శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మంత్రి ఆనంను సన్మానించిన ఇనుగూరు బాలయ్య

సంగం ఏప్రిల్ 1 ప్రభాతవార్త సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ ణ రెడ్డిని బిజెపి సీనియర్‌నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధికి నిర్వచనం అని కొనియాడారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సేవలను కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన బిజెపికి సంబందించిన నాయకుడుగా బాలయ్యకు సముచిత స్దానం ఇచ్చారు.

ఏపీకి అమరావతే ఏకైక రాజధాని

- సీఎం నారా చంద్రబాబునాయుడు

- ఎవరూ అంగుళం కూడా కదల్చలేరు
- పార్లమెంటులో బిల్లుపై స్పందించిన సీఎం
- చేనేతలకు అండగా దండగా ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలో 5 చోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు
- సుపరిపాలనా మహాయజ్ఞాన్ని అడ్డుకుంటే సహించేది లేదు
- రాష్ట్రంలో కొందరు చేసేవి హిట్ అండ్ రన్ నేర రాజకీయాలు
- నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అమరావతే ఏకైక రాజధాని అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానిం చారు. ఎవరూ అంగుళం కూడా రాజధానిని కదల్చలేరని ఆయన అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రజా వేదిక సభలో ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌర వానికి ప్రతీక అని, లోక్‌సభలో చట్టబద్ధత బిల్లుకు ఆమోదం పొందటం ఆంధ్రులకు దక్కిన గౌరవమని సీఎం అన్నారు. బిల్లు ఆమోదంతో అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి.. ఈ బిల్లుకు మద్దతు పలికిన పార్టీలకు రాష్ట్ర ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకులు మూడు ముక్కలాటతో విధ్వంసం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆక్షే పించారు. రాజధానికి చట్టబద్ధత కల్పించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం పెడితే కనీసం శాసనసభ సమావేశాలకు కూడా ఆ పార్టీ హాజరు కాలేదన్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానమని, ఏడారి అని, ముంపు ప్రాంతమని ఎగతాళి చేసి ఆనందించారని సీఎం ఆరోపించారు.

సంక్షేమానికి పెద్దపీట: ప్రతి నెల మొదటి తేదీన పేదల సేవలో ద్వారా పెద్ద ఎత్తున సంక్షేమం చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంతా పేదల సేవలో ఉంటున్నామని తెలిపారు. ప్రతి నెల రూ.2,750 కోట్లను పెన్షన్ల కోసం వ్యయం చేస్తున్న ప్రభుత్వం ఏపీనే అని సీఎం వివరించారు. పొరుగున తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. ప్రజలపై ఉన్న అభిమానంతోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాల్ని చేయగలుగుతున్నామని సీఎం వివరించారు. గత ఏడాది జూన్‌లో తల్లికి వందనం కింద ఆర్థిక సహాకారం అందించామని, ఈ ఏడాది జూన్‌లోనూ తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. దీపం 2.0 కింద ఏడాదికి3 ఉచిత సిలిండర్లను ఇస్తున్నామని, త్వరలోనే ప్రతి ఇంటికి పైపు ద్వారా గ్యాస్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీని కోసం ఏడాదికి రూ.2400 సబ్సిడీని కూడా వినియోగదారుల ఖాతాల్లో వేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్స్‌గా రూ.1300 కోట్లను ఇచ్చిందని గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ 4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. 25 వేల కుటుంబాల్ని దత్తత తీసుకునేందుకు అదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి వివరించారు.

జువ్వలదిన్నెపై దుష్ప్రచారం: ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పాతచెరువుకు సోమశిల కాలువ నుంచి నీటిని తరలించేందుకు రూ.34 కోట్లతో పనులు చేపడతామని దీనిపై తక్షణం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చెరువును నింపుతామని భరోసా ఇచ్చారు. నీటి భద్రత కోసం స్థానిక వింజమూరు ప్రజలు వేసిన ఒక్క అడుగుకు ప్రజా ప్రభుత్వం వంద అడుగులు ముందుకు వేసి తోడుగా నిలబడుతుం దన్నారు. రూ.70 లక్షల వ్యయంతో చెరువును పునరుద్దరణకు తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. నీటి సంరక్షణ కోసం ప్రజలు ఇదే స్ఫూర్తితో పని చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని, రామాయపట్నం పోర్టు, దుగరాజుపట్నం షిప్ బిల్డింగ్ సెంటర్‌తో పాటు రక్షణ పరికరాలు, మానవ రహిత విమానాలు తయారవుతాయని, ఇఫ్కో సెజ్‌లో ఏర్పాటు కానున్న సౌర ఫలకాల తయారీ సహా వేర్వేరు పరిశ్రమల ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని 2018లోనే కేంద్రానికి లేఖ రాసి, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రూ.285 కోట్లతో దీని నిర్మాణం చేపట్టామని, దీనిని వక్రీకరించి కొందరు హిట్ అండ్ రన్ నేరాల రాజకీయం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. 2019-24 మధ్య జరిగిన అరాచక, విధ్వంస పాలన కొనసాగిందని, అలాంటి వ్యక్తిని తన జీవితంలో చూడలేదని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఎవరు మత్స్యకారులకు అన్యాయంచేసే పరిస్థితి ఉండదన్నారు. తమిళనాడు నుంచి వచ్చే మత్స్యకారులు ఎవరు మన జిల్లాల్లో చేపల వేట చేయకుండా నిఘా పెట్టాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లను సీఎం వేదిక నుంచి ఆదేశించారు.

నేతన్నలకు వెన్నుదన్నుగా ఉచిత విద్యుత్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఇవాల్టి నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. 93వేల చేనేత మగ్గాలకు 200 యూనిట్ల వరకు, 11,488 పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని తెలిపారు. దీని కోసం మొత్తం 153 కోట్లను వ్యయం చేస్తున్నామని, ఉచిత విద్యుత్ పథకం వల్ల ఒక్కో చేనేత కుటుంబానికి వేల రూపాయల మేర ఆదా అవుతుందన్నారు. నేతన్న సంక్షేమానికి , వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. చేనేతల సంక్షేమం కోసం రూ.5కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేశామని, 55 ఏళ్లకే పెన్షన్ కూడా అందిస్తున్నట్టు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ పథకం కింద 5 కోట్ల హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభించబోతున్నట్లు సీఎం ప్రకటించారు. అనంతరం లబ్దిదారులకు ఉచిత విద్యుత్ సరఫరా ధృవపత్రాలను అందించారు. 21 నెలల్లో 5.5 లక్షల గృహ ప్రవేశాలు చేయించామని, డిసెంబర్‌లోగా 4.5 లక్షల ఇళ్లలో ప్రవేవించేలా నిర్మాణాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలందరికి పౌర సేవలు మెరుగ్గా అందించటంతో పాటు వాటిపై ప్రజాభిప్రాయాన్ని కూడా సేకరిస్తున్నామని తెలిపారు. పౌర సేవలు సరిగ్గా అందకపోయినా, మౌలిక సదుపాయాలు కల్పించకపోయినా ఆకస్మిక తనిఖీలు చేసి కఠినంగా వ్యవహరిస్తానని సీఎం స్పష్టం చేశారు. సుపరిపాలన మహా యజ్ఞానికి ఎవరు నష్టం కలిగించినా సహించబోనని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రజా వేదిక సమీపంలో సూక్ష్మ సేద్యం సహా డ్రోన్ సహకారంతో సేద్యానికి సంబంధించిన స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

గోదావరి పుష్కరాలు లోగా పోలవరం జాతికి అంకితం

- అక్టోబర్ నెలలోపు పాతూరు చెరువుకు నీరు అందిస్తా
- పేదల సేవలో తరిస్తా - సీఎం నారా చంద్రబాబునాయుడు



వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త రానున్న గోదావరి పుష్కరాలు లోపు పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని అలాగే అక్టోబర్ నెలలోగా వింజమూరు పాతూరు చెరువుకు నీరు అందిస్తానని పేదల సేవలో తరించేందుకు అనునిత్యం తపిస్తున్నానని ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు తెలిపారు. బుధవారం ప్రజా సేవలో ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా విం జమూరుకు విచ్చేశారు. ముందుగా జాతీయ రహదారి సమీపాన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు 11 గంటల 44 నిమిషాలకు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిదులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రజా వేదిక బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పేదల సేవలో భాగంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పేదల సేవలోనే ఉంటారన్నారు. ప్రతి నెల పింఛన్ల కోసం 2750 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పింఛన్లు 4000, రూ.6000, రూ.10వేలు, రూ.15వేలు వారి పరిస్థితులను బట్టి అందిస్తున్నట్లు తెలిపారు. పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్రంలో కేవలం రూ.1000 మాత్రమే పింఛన్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలపై ఉన్న అభిమానంతోనే పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గత ఏడాది తల్లికి వందనం కింద ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ సంవత్సరం జూన్ నెలలో ఆడబిడ్డల ఖాతాల్లో నిధులు వేస్తామన్నారు. దీపం 2.0 కింద మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పైపులైన్ ద్వారా గ్యాస్ ఇంటింటికి అందిస్తామని 2400 సబ్సిడీగా ఇస్తామన్నారు. అలాగే పోలవరానికి రూ.1300 కోట్లను కేంద్రం అడ్వాన్స్‌గా ఇచ్చిందన్నారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. పేదల జీవన ప్రమాణాలను పెంపొందేలా పి.ఫోర్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. 25000 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ఆదానీ ట్రస్టు కూడా ముందుకు వచ్చిందన్నారు. నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రామాయపట్నం, దుగరాజపట్నం లాంటి పోర్టులు వస్తాయన్నారు. రక్షణ పరికరాలు ఉత్పత్తి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ తయారీ సహా ఉదయగిరిలో మానవ రహిత విమానాలు రోడ్ల తయారీకి కొత్త పరిశ్రమ వస్తుందన్నారు. 80 వేల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని, అలాగే సోలార్ సెల్స్ ఉత్పత్తి కూడా జరిగే అవకాశం ఉందన్నారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే గోరంగా ఏపీలో ఒరాజకీయ పార్టీ రాజకీయాలు చేస్తుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2018, 2019 సంవత్సరంలో కేంద్రానికి రేఖ రాసి జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ ప్రతిపాదనలు చేశామన్నారు. 25 కోట్లతో కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. కానీ దీనిని వక్రీకరించి వైసీపీ అసత్య ప్రచారాలు చేసిందన్నారు. కూటమి పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఎవరు మత్స్యకారులకు అన్యాయం చేసే పరిస్థితి లేదన్నారు. జిల్లాల్లోకి వచ్చి ఇక్కడ వారిని ఇబ్బంది పెట్టవద్దని వారికి చెబుతామని తెలిపారు. 2,50983 ఇళ్లకు గృప్రవేశాలు చేశామన్నారు. డిసెంబరోలన నాలుగు పాయింట్ ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారు. పాలన అనే మహా యజ్ఞానికి ఎవరు నష్టం కలిగించిన సహించనన్నారు. దేశంలో నెంబర్ వన్ రాష్ట్రానికి చిరునామాగా ఏపీని తయారు చేస్తానన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు వారికి అధికారిక ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చేనేత సోదరులు ఆయనను నూలు దండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండీ ఎరూక్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు కంభంవిజయ రామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, ఎంపీపీ వనిపెంట హైమావతి, సీనియర్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ఆత్మకూరు ఆర్డీవో పావని, కావలి ఆర్డీవో ఎలీషా బాబు, జి.వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక సీఐ వెంకట నారాయణ, ఎస్సై వీర ప్రతాప్, ఇతర పోలీసు అధికారులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిం చారు. స్థానిక మండల అధికారులు ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, స్థానిక తెలుగుదేశం నేతలు జిల్లా ఉన్నతాధికారులు బీజేపీ జనసేన నాయకులు తదితరులు హాజరయ్యారు.

రెండు తెలుగు రాష్ట్రాలకు సీఎం చంద్రబాబు ఒక వరం: ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త వింజమూరులో ప్రజా సేవలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వింజమూరుకు రావడం చాలా సంతోషంగా ఉందని, ఉదయగిరి నియోజకవర్గ ప్రజల తరుపున సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చంద్రబాబు ఒక వరం అని కొనియాడారు. దివంగత ఎన్టీ రామారావు విద్యాసంస్కరణలతో ఇంజనీరింగ్ చేసిన తాను బాబు గారి ఐటీ విప్లవంతో అమెరికాకు వెళ్లి మంచి పేరు సంపాదించినట్లు తెలిపారు. తనలాగా ఎంతో మంది ఐటీ రంగంలో ఉన్నతంగా రాణించినట్లు చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో ఉదయగిరిలో రెండు భారీ పరిశ్రమలు ఏర్పాటు కావడం పట్ల అందరూ ఆశ్చర్యపోతున్నారన్నారు. దుత్తలూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్, ఉదయగిరిలో అనడ్రోన్ సిస్టమ్స్ అనే రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం కంటే కూడా రెట్టింపు సంక్షేమాన్నితమ ప్రభుత్వం అందించిందన్నారు. ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలో 600 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు ఖర్చు చేస్తే, జాతీయ రహదారుల ఏర్పాటుకు 600 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పాతూరు చెరువుకు నీల్లు నింపేందుకు నిధులు, నందవరం ఉదయగిరి రోడ్డు, క్రాకుటూరు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులకు సీఎం అనుమతులు మంజూరు చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రాకుటూరు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా 16 వేల ఆయకట్టుకు నీళ్లిచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. 40 ఏళ్ల ఉదయగిరి నియోజకవర్గ ప్రజల కలలను సీఎం సాకారం చేశారని చెప్పారు. అలాగే ఉదయగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. తమ ప్రభుత్వ హయాంలో ఉదయగిరి నియోకవర్గం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని కాకర్ల సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కష్టాల్లో ఉన్న తల్లికి కొండంత అండ

- బాలరాజు వైద్యానికి సీఎం హామీ

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త కష్టాల్లో ఉన్నాం బా బూ.. కొడుకు ఆరోగ్యం విషమంగా ఉంది. భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారింది అంటూ కన్నీళ్లు పెట్టుకున్న ఒక పేద తల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొండంత భరోసానిచ్చారు. మానవత్వమే పరామావధిగా సాగుతున్న పేదల సేవ లో కార్యక్రమంలో భాగంగా బుధవారం వింజమూరు పంచాయతీ జై భీమ్ నగర్‌లో ఒక భావోద్వేగ సన్నివేశం చోటు చేసు కుంది. ఎస్సీ కాలనీకి చెందిన యరగొర్ల బాలమ్మకు వితంతు పింఛన్ అందించేందుకు ముఖ్యమంత్రి స్వయంగా ఆమె ఇం టికి వెళ్లారు. పింఛన్ అందుకున్న ఆనందంలోనే తన గుం డెల్లో ఉన్న భారమంతా ముఖ్యమంత్రి ముందు ఉంచింది బాలమ్మ. తన చిన్న కుమారుడు బాలరాజు గత కొంత కాలంగా తీవ్రమైన కాలేయ(లివర్) వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉఆన్నదని, పెళ్లై మూడేళ్లు కాకముందే అనారోగ్యం పాలయ్యాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పసిగుడ్డుతో ఉన్న ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని వివరించింది. ఒక ముఖ్యమంత్రిగా కాకుండా, ఇంటి పెద్దగా బాలమ్మ మాటలను సావధానంగా విన్న చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించారు. ధైర్యంగా ఉండు బాలమ్మ, నీ కొడుకును ప్రభుత్వం కాపాడుకుంటుంది అని భరోసా ఇచ్చారు. బాలరాజుకు అవసరమైన మెరుగైన వైద్య చికిత్సను ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిస్తామని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అధికారిక పర్యటనలో భాగంగా వెళ్లినప్పటికి, ఒక సామాన్య కుటుంబం పడుతున్న వేదనను చూసి చలించిన ముఖ్యమంత్రి మానవత్వమే గొప్పదని

వన్ మంత్.. వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్‌పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ను అభినందించిన సీఎం

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త నెల్లూరులో జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న వన్ మంత్ .. వన్ విలేజ్.. ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబునాయుడు మెచ్చుకున్నారు. వింజమూరు ప్రజా వేదిక సభలో సీఎం ప్రత్యేకంగా ఈ కార్యక్రమంపై ప్రస్తావించారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు సార్లు రెవెన్యూ అధికారులు పర్యటించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తి పరిష్కరించేందుకు కృషి చేస్తారని, దీంతో రెవెన్యూ సమస్యలు చాలా వరకు తగ్గుముఖం పడతాయని సీఎం అన్నారు. ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించిన సీఎం ఛాంపియన్ ఫార్మర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూడా జిల్లాలో భాగా అమలు చేస్తున్నారని, వ్యవసాయ రంగంలో రైతులను చైతన్య పరిచేందుకునూనత విధానాలను ఛాంపియన్ ఫార్మర్ల ద్వాఆ ఇతర రైతులకు పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్, ఛాంపియన్ ఫార్మర్ కార్యక్రమాలను సీఎం ప్రత్యేకంగా పేర్కొంటూ కలెక్టర్ హిమాన్షు శుక్లా ను అభినందించారు.

సీఎం పర్యటన విజయవంతం చేసిన అందరికి అభినందనలు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు, కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనను విజయవంతంగా నిర్వహించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాం గం, పోలీసు విభాగం సిబ్బంది, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హృదయ పూర్వక అభి నందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయడంతో ఎటువంటి లోటు పాట్లు లేకుండా ము ఖ్యమంత్రి పర్యటన సజావుగా పూర్తయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిం చిందని ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహం, నిబద్ధతతో భవిష్యత్తులో కూడా అత్యంత ప్రముఖులు, ప్రముఖుల పర్యటనలను, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి వింజమూరుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.తొలుత వింజమూరు జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు ఉదయం 11.44 గంటలకు సీఎం చేరుకున్నారు. సీఎంకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మసాన్‌రావు, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్ల, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ఘన స్వాగతం పలికారు.

ఘనంగా వీడ్కోలు: పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అనంతరం సాయంత్రం 4.35 గంటలకు హెలిప్యాడ్ కు చేరుకున్న సీఎం, హెలికాప్టర్‌లో ఒంటిమిట్టకు బయలుదేరి వెళ్లారు. సీఎంకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది: ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన కు విచ్చేసిన సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యు లు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే రోజు అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ లోక్‌సభలో బిల్లును ఆమోదించిన చారిత్రాత్మక రోజుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అభివర్ణించారు. చంద్రబాబు పరిపాలనా దక్షతకు ఇది నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 4 వేలు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమాన్ని సీఎం పరుగులెత్తిస్తున్నారని, తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ, దీపం పథకం వంటి సూపర్‌సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ప్రజలకు ఇంకా మంచి ఎలా చేయాలని నిరంతరం ఆలోచన చేసే నేత చంద్రబాబు అని కొనియాడారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్న ఎంపీ.. బీపీసీఎల్, ఇండోసోల్, ఇఫ్కో కిసాన్ సెజ్ వంటి పరిశ్రమలతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకుంటున్నారని, 10060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి యువతకు భరోసాగా నిలిచినట్లు చెప్పారు. తండ్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, నారా లోకేష్ బాబు పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి, విద్య రంగాల్లో తండ్రి తగ్గ తనయుడిగా ముందుకు సాగుతున్నారని, ఈ ఇద్దరి సారథ్యంలో తామంతా పని చేయడానికి గర్విస్తున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం పడే కష్టంలో తాము కేవలం పది శాతం పని చేస్తే చాలు ఇక ఎప్పటికే విజయం మనదేనని అందరిలో స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ బీదా మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

మంత్రి ఆనంకు స్వాగతం పలికిన జెండాదిబ్బ నాయకులు

సంగం ఏప్రిల్ 1 ప్రభాతవార్త : సంగం మండలం జెండా దిబ్బ గ్రామానికి వచ్చిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని మాజీ సర్పంచ్ పర్వతాల వెంకట రత్నం, సీనియర్‌నాయకులు తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య, మైనార్టీ నాయకుడు సయ్యద్ సన్నావుల్లా, ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి తాల్లూరు కిషోర్, కల్చరల్‌సెల్ కార్యదర్శి నెల్లూరు చిన్నా, మైనార్టీనాయకుడు ఎస్‌కె రషీద్, గామ ఎస్‌సిసెల్ అధ్యక్షులు తూర సీనయ్య, సీనియర్‌నాయకుడు అత్తిపాటి కిష్టయ్య తదితరులు మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

కొత్త పెన్షన్ల మంజూరు ఎప్పుడు కాకాణి

వెంకటాచలం ఏప్రిల్ 1, ప్రభాతవార్త : సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, కంటే పల్లి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ' కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత పెన్షన్ లతో కాలయాపన చేయడం తప్ప కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదు జగన్మోహన్ రెడ్డి నాడు మంజూరు చేసిన పెన్షన్ లనే తమ ఘనతగా ప్రతినెలా వచ్చి, పెన్షన్ల పంపిణీ పేరిట చంద్రబాబు దగ్గర నుండి సాధారణ కార్యకర్త వరకు ,నానా హడావిడి చేస్తున్నారు చంద్రబాబు పాత పెన్షన్ ల పంపిణీ పేరిట విమానాలు, హెలికాప్టర్లలో తిరగడం, ప్రభుత్వ ఖర్చుతో సమావేశాలు నిర్వహించడం మానేస్తే, కనీసం కొన్ని అయినా కొత్త పెన్షన్ లు మంజూరు అయ్యే అవకాశం ఉండేది ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ధాన్యం ధరలు రోజురోజుకీ తగ్గుదల కనిపించడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారూ

కంటే పల్లి గ్రామంలో వెలిబోయిన నందయ్య భౌతికాయానికి నివాళులర్పించిన కాకాని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా నిలిచి, రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు సేకరించేవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తాం

రూ.48 కోట్లతో కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మాభిమానంతో ముందుకు సాగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 38 లక్షలతో నిర్మించిన రక్షిత నీటి పథకాన్ని ప్రారంభించి 36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దశాబ్దాలుగా మరమ్మతులకు నోచుకోని కనిగిరి రిజర్వాయర్ తక్షణ మరమ్మతులకు రూ. 5 కోట్లు, రిజర్వాయర్ ఆధునీకరణకు 48 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పెన్నా డెల్టా ఛైర్మన్‌గా జెట్టి రాజగోపాల్‌రెడ్డి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ప్రతి నాయకుడు రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధి పనులను శంకుస్థాపనకే పరిమితం చేశారన్నారు. లేగుంటపాడు గ్రామం నుంచి హైవేకు కనెక్ట్ చేస్తూ గతంలో రోడ్డు మంజూరు అయినా కాంట్రాక్టర్లతో బేరాలు కుదరక ఆగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 21 నెలల్లోనే లేగుంటపాడు గ్రామంలో 2.60 కోట్లుఅభివృద్ధి పనులకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత సంవత్సరం రబీ సీజన్‌లో ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమెగుర్తు చేశారు. ఈ సంవత్సరం ధాన్యం సేకరణలో ఇబ్బందులు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి ఆదేశాలతో సివిల్ సప్లయిస్ మినిస్టర్ నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారన్నారు. అంతకుముందు గ్రామ పొలిమేర నుంచి పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వేగూరు సర్పంచ్ అమరావతి, సీడీపీవో టి. శారద, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈ జగదీష్, ఇనమడుగు పీహెచ్‌సీ వైద్యులు నిరంజన్, ఇర్ఫాన్, వివిధ పార్టీ నేతలు ప్రసాద్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, సుబ్బారావు, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, బాలరవి, సనత్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, యాకసిరి వెంకటరమణమ్మ, పెద్ద సంఖ్యలో కూటమి నేతలు ఉన్నారు.

చెర్లోపాలెంలో గ్రామ సభ

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో నెలలో 4 పర్యాయాలు గ్రామ సభలు ఏర్పాటు చేసి వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ఆదేశాలు ఇచ్చారని, వీటిని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ బషీర్ అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామసభలో రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై లిఖితపూర్వకంగా అర్జీలు ఇస్తే వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 4 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సతీష్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి విజయ్, తదితరులు ఉన్నారు.

పింఛన్ల పంపిణీ

బిట్రగుంట ఏప్రిల్ 1 ప్రభాతవార్త బోగోలు మండలంలోని విశ్వనాధరావుపేట పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం టిడిపి నేతలు స్థానిక శాసనసభ్యులు దగు మాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు , చిలక జానకి రాములు, రఫీ, స్వర్ణ గ్రామం బిట్టు 1 వెల్ఫేర్ అసిస్టెంట్ రాము పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు.

బీసీ భవన్ నిర్మాణానికి జిల్లాలోని నేతలందరూ సహకరించాలి

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: నగరంలో కొండాయపాలెం గేటు వద్ద గత 12 ఏళ్లుగా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న బీసీ భవన్ బీసీవై పార్టీ నేతలు బుధవారం సందర్శించారు. నిర్మాణానికి మంత్రి నారాయణ సొంత నిధులు రూ.కోటి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీవై జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ నారాయణ మాదిరిగానే ఎంపీ వేమి రెడ్డి, ఎంపీ బీద మస్తాన్ రావు తదితర జిల్లా నేతలు బీసీ భవన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ఎంతోమంది బీసీ విద్యార్థులకు ఎన్నో ఏళ్ళుగా ఆశ్రయం ఇస్తూ వస్తున్న బీసీ భవన్ శిథిలావస్థకు చేరుకోవడంతో 2018 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం నేటి కూటమి ప్రభ్నుత్వ నూతన భవనానికి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అదే ప్రభుత్వం నూతన బీసీ భవన్ కు నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని మొదలు పెట్టాలని కోరారు. తరువాత 2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ ముందుకు సాగలేదని, ఈ నేపథ్యంలో బీసీ నేతలు,బీసీ సంఘాల ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులకు మంత్రులకు ఎమ్మెల్యేలకు విన్నవించిన స్పందించలేదని వాపోయారు. గత పది రోజుల క్రితం జిల్లా మంత్రి పొంగూరు నారాయణ అసంపూర్తిగా ఉన్న బీసీ భవన్ కు రూ.కోటి మంజూరు చేశారని, అందుకు మంత్రికి కూటమినేతలకు బీసీవై పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అయితే రూ.కోటితో భవనం పూర్తి కావడం కష్టతరమని, జిల్లాలో ఉన్న పెద్దలు ఎంపీ వేమి రెడ్డి గారు, ఎంపీ బీద మస్తాన్ రావు స్పందించి బీసీ భవన్ నిర్మాణానికి వారు వంతుగా సహకారం అందిస్తే ఎంతోమంది బీసీ విద్యార్థులకు ఆశ్రయం కల్పించిన వారు అవుతారని బీసీ విద్యార్థుల ఉన్నత విద్యకు బీసీ భవన్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకు పెద్దలు సహకారం అందించాలని బీసీవై పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. అదేవిధంగా బీసీ భవన్ నెల్లూరు నగరానికి పరిమితం కాదని, జిల్లా నలుమూలల నుండి ఎంతోమంది బీసీ విద్యార్థులు బీసీ భవన్‌లో ఉండి చదువుకునే అవకాశం ఉన్నందున 7 నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని బీసీవై పార్టీ తరఫున వారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. బిసివై పార్టీ రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యులు డాక్టర్ గుంజి నరసింహారావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సోమ గోపాల్, నక్క దినేష్, రాష్ట్ర యూత్ కోకన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, నపార్టీ నేతలు గార వెంకటరమణయ్య, సెల్వరాజ్, వల్లెపు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు బత్తల వెంకటతేజ వివాహ కార్యక్రమం పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్ర మంలోఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తట్టపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు చంద్రన్న ఉచిత విద్యుత్ కానుక నేటి నుంచి

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న చంద్రన్న చేనేత వెలుగు పథకం నేటి నుంచి అమలవుతుందని కోవూరు ఎమ్మె ల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని చేనేత కాలనీలో బుధవారం ఆమె పర్యటించి పలువురు చేనేతల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించి వారి ఆదాయం పెంచేందుకే ప్రభుత్వం ఈ పథకం అమలు చేసిందన్నారు. ఏడాదికి 150 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాపై భారం పడే ఈ పథకం అమలు ద్వారా మరమగ్గాలకు నెలకు 1800 చొప్పున ఏడాదికి 21,600 రూపాయలు అవుతాయన్నారు. ప్రతి చేనేత కుటుంబానికి నెలకు 720 రూపాయలు చొప్పున ఏడాదికి 8 వేలకు పైగా లబ్ది చేకూరుతుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో 531 చేనేత కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, మాజీ ఎంపీపీ ఉమా, వెంకటరమణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, చేనేత జౌళి శాఖ ఇన్‌చార్జ్ ఏడీ ప్రసాద్‌రావు, చేనేత నేతలు చింతల పూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, కేవీ శేషయ్య, ఆదాల శివారెడ్డి, చేనేత నేతలు ఉన్నారు.

ఘనంగా రావూస్ "రెసోనెన్స్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్2కె26"

నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్తవిద్య : నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో బుధవారం రావూస్ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సౌజన్యంతో రెసోనెన్స్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ 2కె26ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్,సిఈఓ ఎన్.శివారెడ్డిలు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు వెలుగులోకి వస్తాయన్నారు. వారిలో నిర్మాయాలుతీసుకునే సామర్యదం పెరుగుతుందన్నారు.డైరెక్టర్ వై.శివసంకేత్ మాట్లాడుతు విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఇలా ఫెస్టుల్లో ప్రదర్శించటం అవసరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, కమ్యునికేషన్ స్కిల్స్ పెరిగి భవిష్యత్‌లో నాయకులుగా ఎదుగుతారన్నారు. అనంతరం విద్యార్థులకు బిజినెస్ క్విజ్, మార్కెటింగ్ గేమ్స్,టీమ్ బిల్డింగ్ యాక్టివిటీ, స్టార్టప్ ఐడియాస్ ప్రెజెంటేషన్, వంటి కార్యక్రమాలను చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో బిఏ ప్రిన్సిపాల్స్ కే.నాగేశ్వరరావు, మక్బూల్,డీన్‌సుందర్,డిగ్రీ ప్రిన్సి పాల్ షరీఫ్,అద్యాపకులు,అద్యాపకేతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

50 కుర్చీలు పీఎన్ఆర్ పాఠశాలకు అందజేత

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు కోవూరులోని కెనరా బ్యాంక్ సీఎస్ఆర్ నిధుల ద్వారా 50 కుర్చీలను బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడు తూ ఈ పాఠశాలపై ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా ఉన్నతాధికారుల సూచనల మేరకు రూ. 50 వేలు విలువ చేసే కుర్చీలను అందజేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ కెనరా బ్యాంక్ పాఠశాలపై ఉన్న ప్రత్యేక అభిమానంతో కుర్చీలు అందజేయడం మంచి కార్యక్రమం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వీన్, గీతామాధురిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ ఉద్యోగి అశోక్‌లను శాలువా, పూలమొక్కతో అభినందించారు.

తమ అధినేత గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్తవిద్య : తమపార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ గురించి మాట్లాడే నైతిక అర్హత పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డికి లేదని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని జనసేన పార్టీ నగరకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పవన్‌పై జగన్ చేసినఅనుచిత వాఖ్యలనుతాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రాజధాని అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపద్యంలో అభివృద్దినిచూసి ఓర్వలేని జగన్ తన అక్కసును వెల్లబుచ్చారన్నారు. అమరావతిలో భారీ అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కానీ ఇలా తప్పుడు మాటలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. రాజ్యాంగంలో రాజధాని అంశం లేదంటూనే మచిలీపట్నం, గుంటూరు,విజయవాడలను కలుపుతూ రాజధాని చేయవచ్చు కదా అంటూ అర్థంలేని , పచ్చిపట్టినట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఏద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు 151 స్థానాల నుండి 11 స్థానాలకు దిగజార్చే సరికి జగన్‌కు మతిస్థిమితం లేకుండా పోయిందన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాన్ ఆయన శాఖపంచాయితీ రాజ్ శాఖను దేశంలోనే ప్రథమస్థానంలో నిలిపారని గుర్తుచేశారు. కేవలం సచ్చివాలయానికి కూడా వెల్లకుండా సెట్టింగులువేసి పాలన చేసిన జగన్‌కు తమ నేత దక్షత కనపడకుండాపోవటం దారుణమని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ది,సంక్షేం రెండు రెండు కళ్లలాగా ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నేడు రాజధాని అమరావతికి చట్టబద్ధత రావటం సంతోషంగా ఉందని, ఇకనైనా జగన్ బుద్దితెచ్చుకుని మాట్లాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.ఆలియా, అజయ్‌బాబు, వావిళ్ల బాలాజీ, పవన్, భీమయ్య, షఫీ, గురవయ్య, నాగూర్‌బాషా, సనత్, సుమంత్, చరణ్, శ్రీనివాసులు, బాలు, కోటేశ్వరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏసిబి వలలో చిక్కిన అవినీతి తిమింగలం

చేజర్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : చేజర్ల మండలంలో అవినీతి బహిర్గతమైంది. ఓ రెవిన్యూ తిమింగలం ఏసిబి అధికారులకు చిక్కింది, మండలంలోని ఏటూరు గ్రామ వీఆర్ఓ బుధవారం సాయింత్రం ఏసిబి అధికారుల వలలో చిక్కడం స్థానికంగా చర్చ్నాంశం అయింది. అందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. దొరువుపాడు గ్రామానికి చెందిన గంటా అంజిబాబు అనే రైతు తన వ్యవసాయ భూమికి సంబందించి పాస్ బుక్‌కోసం ధరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ని సార్లు తహసిల్దారు కార్యాలయం చుట్టు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో నిరాశ చెందిన రైతు గ్రామ వీఆర్ఒని సంప్రదించగా వీఆర్ఓ ఈప్రక్రియ పూర్తి చేయడానికి 40 వేల రూపాయాలు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న రైతు అంజిబాబు ఏసిబి అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఏసిబి అదికారులు ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసి బాధితుడితో కలిసి ట్రాప్ నిర్వహించారు. ఈక్రమంలో ఆదూరుపల్లి బస్టాండ్ సెంటర్‌లోని ఒ టీ స్టాల్ వద్ద విఆర్ఒ వెండేపల్లి వంశీ ప్రదీప్‌కుమార్ బాధితుడు నుండి 32 వేల రూపాయాలు స్వీకరిస్తుండగా ఏసిబి అధికారులు అతనని రెడ్ హ్యాండెడుగా పట్టుకున్నారు. అరెస్టు అనంతరం విఆర్ఒను వెంటనే చేజర్ల తహసిల్దారు కార్యాలయానికి తరలించారు. అక్కడ ఏసిబి అధికారులు సుధీర్గంగా విచారణ కొనసాగిస్తున్నారు.కార్యలయంలో పలు రికార్డులను స్వాధీనం చేసుకొని పరిశీలిస్తు మరెన్ని అవినీతి ఆరోపణాలు ఉన్నాయా ! అనే కోణంలో విచారిస్తున్నారు. ఈఘటనతో స్థానిక రైతులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది,ప్రభుత్వ సేవలు పొందేందుకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి కొనసాగుతుండడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అవినీతి అధికారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చేజర్ల తహసిల్దారు కార్యాలయంలో రాత్రి అయిన ఏసిబి అధికారుల విచారణ కొనసాగుతుంది. చేజర్ల తహసిల్దారు మస్తానయ్యను,విఆర్ఒ వంశీలను ఏసిబి అధికారులు విచారిస్తున్నారు.నెల్లూరు ఏసిబి డిఎస్‌పి రామకృష్ణుడు,సిఐ వెంకటేశ్వర్లు,వారి సిబ్బంది విచారణ జరుపుతున్నారు. ఇది ఇలా ఉండగా చేజర్ల తహసిల్దారు కార్యాలయం గత సంవత్సరం రోజులుగా పలు అవినీతి ఆరోపణలుఎ ఎదుర్కొంటుంది.మండలంలోని పలు గ్రామాలలో భూములను రెవిన్యూ అధికారులు ముడుపులు తీసుకొని ఇష్టారాజ్యాంగ పేర్లు మార్చి వేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి,ఏసిబి అధికారులు రెవిన్యూ కార్యలయంలో జరుగుతున్న అవినీతి అవకతవకలను మరింత లోతుగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోటరీక్లబ్‌కు పి4 అవార్డును అందజేసిన ఎమ్మెల్యే

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమం మొదలుపెట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా స్థానిక ఆర్డీఓ సమావేశపు మందిరంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గత 9నెలలుగా పి4 ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు అంకినపల్లి రమేష్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందుచేసి అభినందించారు. అనంతరం రమేష్‌రెడ్డి ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

డిప్యూటీ స్పీకర్ రఘురామకు సంఘీభావం తెలిపిన ఛత్రపతి శివాజీసేన

నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్తవిద్య : రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును బుధవారం రాష్ట్ర ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షులు కాకు మురళీరెడ్డి ఆధ్వర్యంలో వివిధ హిందూ సంఘాల నాయకులు తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతు రాష్ట్రంలో సనాతన ధర్మ పరిరక్షణ, ఆకువీడులో జరిగిన చర్యలు, శ్రీరాములువారి ఆలయ నిర్మాణానికి చేస్తున్న కృషి తదితర అంశాలో తమ సేన మద్దతు పూర్తిగా రఘురామ కు ఉంటుందన్నారు. డిప్యూటీ స్పీకర్ చట్టపరంగా చేస్తున్న పోరాటంలో లాయర్లుగా తమ వంతు సహాయసహకారాలను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాజీసేననాయకులు వెంకట్ సోమాజీ, హిందూచైతన్య వేదిక రవికృష్ణ, అర్జున్‌రావు ,క్రాంతి ,పావని, ముత్యాలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజధని అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం రావటం హర్షనీయం



నెల్లూరు,ఏప్రిల్1 ప్రభాతవార్తవిద్య : ఆంధ్రుల రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంలో పార్లమెంట్‌లో ఆ బిల్లుకు ఆమోదం రావటం తెలుగు ప్రజలు అందరూ హర్షించదగిన అంశమని జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు.అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చి, వైకాపా ప్రభుత్వ హయాంలో నిరంతరం పోరాటాలు చేసి, లాఠీదెబ్బలు తినికూడా నిలబడిన ప్రతి రెతు త్యాగానికి ఈ బిల్లు ఆమోదంతో న్యాయం జరిగినట్లైందన్నారు. 1600 రోజులకుపైగా రైతులు ఎండా వానా లేకుండా చేసిన పోరాటాలకు ఫలితమే ఈ విజయమన్నారు. తన చేతగాని తనంతో, రాష్ట్రానికి రాధాని లేకుండా చేయటమే అజెండాగా పెట్టుకున్న వైకాపా అధినేత జగన్‌కు ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. ఇక 5 కోట్ల మంది తెలుగువారి రాజధాని అమరావతిని ఎందమంది జగన్స్ వచ్చినా చేసేది ఏమీ లేదని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర రాజధాని బిల్లును శాసన సభలో అమోదంతెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ , రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే కేంద్రంలో ఈ బిల్లు ఆమెదం పొందేందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, మంత్రులకు, ఎంపీలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో రాజధాని అమరావతి దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధిచెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

పెద్దరాగమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన బిఎంఆర్

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కొండాపురం మండలం, సత్యవోలు అగ్రహారం గ్రామానికి చెందిన గోగుల శ్రీనివాసులు (సత్యవోలు శ్రీను) వెంకటేశ్వర్లు ప్రసాద్‌రావు తల్లి గోగుల పెద్దరాగమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొన్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ బుధవారం వారి నివాసానికి వెళ్ళి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. పెద్ద రాగమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. వీరితో పాటు మాజీ ఏఎంసి ఛైర్మెన్ దేవరాల సుబ్రమణ్యం, జనిగర్ల మధు, జనిగర్ల మనోహర్, గెద్దె రాగయ్య, మద్దసాని మాలకొండయ్య గద్దె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పి4 పథకంలో భాగస్వామిని అవుతనని సిఎంకు తెలియజేసిన వంటేరు

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 పథకంలో భాగస్వామిని అవుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కావలి మాజీ ఎమ్మెల్యే వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి బుధవారం వింజమూరు పట్టణానికి విచ్చేసిన సిఎంను మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పలు విషయాలను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి4 పథకంకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణలకు ప్రభావితుడునై భాగస్వామిని అవతానని తెలియజేయడం జరిగిందన్నారు. జలదంకి మండలంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వెయ్యి సైకిళ్ళను అందజేస్తానని తెలిపారు. బ్రాహ్మణ క్రాక గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తానని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

సిఎం చంద్రబాబుని కలిసిన బిఎంఆర్

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వివిధ అభివృదిద కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం వింజమూరు పట్టణానికి విచ్చేసిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పలు విషయాలపై వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు వినతిపత్రాన్ని స్వీకరించి బిఎంఆర్‌ని ఆప్యాయంగా పలకరించడం జరిగింది.

ఇంటింటికి వెళ్లి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన మ్మెల్యే

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని బుడంగుంట 17వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఎన్‌టిఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని లబ్దిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామని తెలిపారు. పేదలకు, వృద్ధుల, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించడమే పెన్షన్ పథకం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకురాగా వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకొంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ పణికుమార్, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్, వార్డు టిడిపి ఇన్‌చార్జ్ పులిమి భాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రసాద్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కిక్కిరిసిన అభిమానం

కావలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కావలి ఈడెన్ పంక్షన్‌హాలులో ఉపాధ్యాయులు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఐహెచ్‌ఎల్ ప్రసాద్ పదవీవిరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది .ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులు, అభిమానులతో కళ్యాణ మండపం కిక్కిరిసింది. ఈ కార్యక్రమానికి విశ్రాంత గెజిటెడ్ ఉపాధ్యాయులు సరాలు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులుగా ఎంఈఓలు గోవిందయ్య, సిహెచ్. వెంకట సుబ్బయ్య, యూటిఎఫ్ రాష్ట్ర జిల్లా నేతలు, శ్రీదేవి, కిలారి వెంకటేశ్వర్లు, చలపతిశర్మ, వీవిశేషులు, విశ్రాంత ఎంఈఓలు టి.సత్యనారాయణ కె.శ్రీధర్ జెవివి.నేతలు డాక్టర్ బెజవాడ రవికుమార్, సుబ్రమణ్యం యూటిఎఫ్ కావలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజీబ్‌అహ్మద్.జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రసాద్ అందించిన విశిషట సేవలను వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సాధారణ వ్యక్తులను ఉన్నతోన్నత శక్తులుగా మార్చే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందన్నారు. పాఠశాల యూనియన్ కుటుంబం ప్రశంసలు కురిపించారు. ప్రసాద్ దంపతులకు పూలమాలలు మార్పించి మినీ కళ్యాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరుజిల్లా కావలి డివిజన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాయితీ పరుడు కమీషనర్ బాలకృష్ణ



బుచ్చి ఏప్రిల్ 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం కమీషనర్ బాలకృష్ణ నిజాయితీ పరుడని వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు యువజన విభాగం అధ్యక్షులు బట్టా విల్సన్ స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాళెంలో 16 నెలలు పార్టీలకు అతీతంగా ఒక విజనతో పనిచేశాడని ఆయనప్రశంసించారు. ఆయన పన్నులు కట్టించే విషయంలో నిక్కర్చిగా మాట్లాడడం తప్పేముందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని నిజాయితీ గా పనిచేసే అధికారులు పనిరారని ఆయన విమర్శించారు.

నగరంలో రోడ్డు ప్రమాదం.. విద్యార్థిని మృతి

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: నగరంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థిని మృతి చెందారు.వివరాల్లోకి వెళితే పొదలకూరుకు చెందిన చింత గింజల వెంకటేశ్వర్లు నాలుగవ మైలు ప్రాంతంలో రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తూ సమీపంలో అద్దె ఇంట్లో కుటుం బంతో కలిసి ఉంటున్నాడు. అతని కుమార్తె హర్షిత (21) ఓ ప్రైవేట్ కళాశా లలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. బుధవారం వెంకటేశ్వర్లు తన కుమార్తె హర్షితతో కలిసి నగరంలో షాపింగ్ చేసేందుకు వచ్చారు. తిరిగి మధ్యా హ్నం ఇంటికి వెళ్లే క్రమంలో కిసాన్ నగర్ సమీపంలో ఓ లారీ వీరిని ఓవర్ టేక్ చేయబోతే చేసే క్రమంలో ప్రమాదవశాత్తు హర్షిత లారీ వెనక చక్రాల కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నెల్లూరు నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నవాబ్ పేట మార్కెట్ యార్డుకు మహర్దశ

– అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతామన్న మంత్రి

నెల్లూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని నవాబ్ పేట మార్కెట్ యార్డును మంత్రి నారాయణ బుధవారం సందర్శించారు. అక్కడ ఏర్పాటు కాబోతున్న అత్యాధునిక మార్కెట్ కోసం అధికారులు రూపొందించిన ప్లానింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పలు మార్పులు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డును అత్యాధునిక సౌకర్యాలతో నగరానికే ఒక మకుటంలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దవరకొండ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, 7,9 వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కువ్వారపు బాలాజీ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు పెంపలయ్య, జనరల్ సెక్రటరీ శివతేజ, యూనిట్ ఇన్‌ఛార్జిలు నాగేశ్వరరావు, సురేష్, మహిళా నాయకులు, మంగమ్మ, సుబ్బలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై పెరుగుతున్న విశ్వాసం నాపా వెంకటేశ్వర్లు నాయుడు

కొడవలూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండలం కమ్మ పాలెం పంచాయితీ సంజీవ్ నగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాపా మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, విధవలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని సమర్థంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా ప్రతి అర్హుడికి సకాలంలో సహాయం అందుతోందని తెలిపారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు మండలంలో ఎవరూ ఇబ్బంది పడకుండా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారుల వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం ద్వారా ప్రభుత్వం పట్ల విశ్వాసం మరింత పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ దారులకు టిడిపి నేతల చేతుల మీదుగా పంపిణీ

కొడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రంలో పెన్షన్ దారులకు టిడిపి నాయకులు అన్ని వర్గాల లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల మొదటిరోజే పెన్షన్ అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పెన్షన్లు సమయానికి అందడంతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతోందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి మార్గదర్శకత్వంలో మండలంలో పెన్షన్ పంపిణీని వేగంగా, పారదర్శకంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.కె. జిలాని భాష, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, గుండాలమ్మపాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు భాషి, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలవ ఉంది.. కాలనీ గుంటలే!

విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : మండల కేంద్రం కామాక్షి నగర్ కాలనీలో నిర్మించిన సైడ్ కాలవ ప్రజలకు ఉపశమనం ఇవ్వాల్సింది పోయి ప్రమాదాలకు కారణమవుతోంది. కాలవ నిర్మాణం పూర్తి చేసినప్పటికీ, దాని పక్కన మట్టి పోయకపోవడంతో గుంటలు ఏర్పడి చిన్నపిల్లలకు ముప్పుగా మారింది. కాలనీలోని వీధిలో కాలవ పక్కనే లోతైన గోతులు కనిపిస్తూ ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు ఆడుకుంటూ వెళ్లే సమయంలో గమనించకపోతే గోతిలో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. స్థానికుల వాపోయేంటంటే..కాలవ నిర్మించారు గానీ పనిని సగంలోనే వదిలేశారు. మట్టి పోసి సరిచేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లది. కానీ వారు పట్టించుకోకుండా వెళ్లిపోయారు" అని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్లు సరిగా లేకపోవడంతో గోతులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికే కొంతమంది జారి పడిన ఘటనలు కూడా జరిగాయని పేర్కొన్నారు. ప్రజల డిమాండ్ ఇదే.తక్షణమే అధికారులు స్పందించి కాలవ పక్కన మట్టి పోయించి రోడ్డు సమతలంగా మార్చాలని, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

వైసీపీ నేతలు.. కుటుంబాలకు సానుభూతి : వీసిఆర్

కొడవలూరు,విడవలూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : మండలాల్లోని రెండు కుటుంబాల్లో జరిగిన మరణాలతో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. తలమంచి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఆత్మకూరు సతీష్ మాతృమూర్తి సరస్వతి మరియు విడవలూరు మండలం మన్మథరావుపేటకు చెందిన వైసీపీ నాయకుడు విష్ణు తండ్రి శ్రీమన్నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. సరస్వతి, శ్రీమన్నారాయణ చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ నాయకులు వేణు, కాదర్ భాషా, అనపల్లి ఉదయ్ భాస్కర్, దేవిరెడ్డి సాయి రెడ్డి, నవీన్ రెడ్డి, వివేక్ రెడ్డి, రవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైన్ల ఆధునీకరణలో కూలిన ఇళ్లు

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలో ఇరిగేషన్ అధికారులు అవగాహన రాహిత్యంతో డ్రైన్ల ఆధునీకరణ పనులు చేపట్టారని, ఈ చర్య కారణంగా ఇళ్ల పునాదులు దెబ్బతిని నాలుగు ఇళ్లు కూలిపోయాయని భారతీయ జనతా పార్టీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. నెల్లూరు లోని మన్సూర్ నగర్ మల్లప్ప కాలువ కట్టపై కూలిపోయిన ఇళ్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాలువల ఆధునీకరణ పనులలో భాగంగా జేసీబీతో తవ్వకాలు జరిపారని, ఆ ప్రాంతంలో సాయిల్ పటిష్టతను అంచనా వేయకుండా పనులు చేపట్టడంతో నాలుగు గృహాలు కూలిపోయాయని తెలిపారు. ముందస్తు చర్యలు లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి ఇక మన శాశ్వత రాజధాని

– లోక్‌సభలో ఆమోదం సర్వత్రా హర్షం – కందికట్ల రాజేశ్వరి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాజధాని ఇక అమరావతి అని చెప్పుకునేందుకు గర్వపడవచ్చని బీజేపీ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి అన్నారు. బుధవారం లోక్‌సభలో అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ ఆమోదించిన సందర్భంగా ఆమె ప్రధాని నరేంద్ర మోడీకి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి రాజధాని విషయంలో ఏర్పడ్డ సందిగ్ధత నేటితో తొలగిపోయిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా గుర్తించి చట్టబద్దత కోసం రాష్ట్ర క్యాబినెట్ చేసిన తీర్మానం నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లోక్‌సభలో ఆమోదించడం గురువారం రాజ్యసభలోను ఆమోదం వస్తుందని ఇక ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకోవచ్చని ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

విజయ దుర్గ ఉప పీఠంలో ప్రత్యేక పూజలు

గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని శ్రీ విజయ దుర్గ ఉపపీఠంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా దుర్గా అమ్మవారికి విశేష అలంకరణ ఏర్పాటు చేసి నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహాచండి హోమం ఘనంగా నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం ఏపీకి చారిత్రాత్మక మైలురాయి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం లభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి అబ్దుల్ అజీజ్ హృదయ పూర్వకం కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి, అమరావతి లక్ష్య సాధనలో యువనాయకుడిగా నారా లోకేష్ చూపుతున్న చొరువ పట్టుదల ప్రశంసనీయం తెలిపారు. అమరావతి అభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేసిన మంత్రి నారాయణ పాత్ర విశేషమని ప్రశంసించారు. రైతులతో సమన్వయం చేస్తూ రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. అమరావతి కోసం 1631 రోజులు దీర్ఘకాలంగా పోరాడిన రైతుల త్యాగాలు, వారి కన్నీళ్లే ఈ విజయానికి మూల కారణమని అభినందించారు. ఈ చట్టబద్దతతో రాష్ట్రానికి స్థిరత్వం, పెట్టుబడులు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

నారాయణలో వైద్య పరికరాల పనితీరు, నాణ్యత ప్రపంచస్థాయిలో ప్రముఖ సొడెక్సో కంపెనీతో కుదిరిన ఒప్పందం

నెల్లూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త–వైద్యం : నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లోని అత్యంత అధునాతన యంత్ర పరికరాల పనితీరు, నాణ్యత ప్రమాణాలు ప్రపంచ స్థాయిలో ఉండేందుకు సొడెక్సో వారితో ప్రత్యేక విభాగాన్ని నారాయణ విద్యా సంస్థల ఫౌండర్ చైర్మన్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ విభాగాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. బయోమెడికల్ ఎక్విప్‌మెంట్‌కు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తినప్పుడు ఆ సమస్యలను త్వరితంగా పరిష్కరించి, పేషెంట్ సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా పరికరాలను అందుబాటులో ఉంచేందుకు సొడెక్సో హెచ్‌టీఎం కంపెనీతో ఒప్పందం చేసుకున్నారని, ఆ కంపెనీ వారు నారాయణ హాస్పిటల్‌లో ఉన్న ఎక్విప్‌మెంట్‌కి స్టాండ్‌బైగా కొన్ని పరికరాలను, స్పేర్ పార్ట్స్‌ను అందుబాటులో ఉంచుతారని, దీని వలన పేషెంట్ సేవలకు ఎటువంటి అంతరాయం ఉండదన్నారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్‌లోని అన్ని రకాల పరికరాల పనితీరు, నాణ్యత ప్రమాణాలు, పేషెంట్లకు సరఫరా చేసే భోజనం మొదలగు సేవలను మరింత మెరుగుపరుచుకునేందుకు ఐఎస్ఓ గుర్తింపు పొందిన సొడెక్సో హెచ్‌టిఎం కంపెనీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ రావులపల్లి మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్‌లో చాలా ఎక్కువ ఎక్విప్‌మెంట్ ఉందని, సొడెక్సో కంపెనీ వారికి ప్రత్యేకంగా ఉన్న ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని, అందువలన పేషెంట్ సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా మరింత మెరుగ్గా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం సొడెక్సో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ, టెక్నికల్ హెడ్ మహదేవన్ , డీజీఎంఆపరేషన్స్ బి.నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని 8 ప్రముఖ సంస్థలకు బయోమెడికల్ ఇంజనీరింగ్ సేవలను అందిస్తున్నామని, నారాయణ విద్యాసంస్థలకు ఈ సేవలను అందించేందుకు ఒప్పందం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్, ఆపరేషన్స్ హెడ్ డి.రామారావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.అరుణ్ కాంత్, హాస్టల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

గూడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కార్మిక పోరాటాలతో సాధించి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను 2026 ఏప్రిల్ 1 నుండి అమలుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కోడ్ లను అమలును నిలిపివేయాలని నిరసనస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఏప్రిల్ 1వ తేదిని బ్లాక్ డేగా పాటించాలని పిలుపు నివ్వడంతో గూడూరులో బుధవారం సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం కార్మికుల కోసం వేతన కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ 2020, అనే నాలుగు కార్మిక చట్టాలను గత సంవత్సరం నవంబర్ 21న అమల్లోకి తెచ్చిందని, ఈ చట్టాలు అమలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిబంధన నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని, ఆ చట్టాలు అమలులోకి వస్తే కార్మికులు పూర్తిగా ఇబ్బందుల పాలవుతారని వెంటనే ఆ చట్టాలను నిలుపుదల చేయాలని, డిమాండ్ చేస్తూ సంఘ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య, ఎస్. ముత్యాలయ్య, ఆటో సంఘ నాయకులు వి.మనోహర్ రెడ్డి, ఎం.రాజయ్య, కె.డేవిడ్, ఏ.శివ, డి.ప్రసన్న, నాని, వి.భాస్కర్ రెడ్డి, జి.సీను తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరాహార దీక్ష రణభేరికి మద్దతుగా ఏపిఎన్‌జిజిఓస్

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా శాఖ జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ఒక్క రోజు నిరాహారదీక్ష రణభేరి కార్యక్రమానికి మద్దతుగా ఏపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా జేసీ చైర్మన్ బండారుపల్లి వెంకటేశ్వర్లు హాజరై మద్దతు పలికారు అనంతరం వారు మాట్లాడుతూ సమాజానికి విద్యనందించే ఉపాధ్యాయులు ఇలా రోడ్ల మీద ధర్నాలు చేయాల్సిరావడం ప్రభుత్వం సిగ్గు పడాల్సిన అంశమని మరియు ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కొరకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెపట్టే ప్రతి కార్యక్రమానికి పూర్తి మద్దత్తు ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నందిమండలం ఆంజనేయ వర్మ, నెల్లూరు సిటీ సెక్రటరీ ఏవి కృష్ణ కుమార్, సిటీ ట్రెజరర్ పి. మధు హాజరైయ్యారు.

నేటితో ముగియనున్న సర్పంచుల పదవీకాలం

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నేటితో సర్పంచి పదవీకాలం ముగిసింది. ఇకమీదట స్పెషల్ ఆఫీసర్ల పాలనతో ముందుకు వెళ్లాలని కూటమి ప్రభుత్వం వెళ్ళానున్నట్లు తెలిసింది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అయితే మార్చి 9 నాటికే ఓటర్ల తుది జాబితా బయటకు రావాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల పూర్తిస్థాయి వాటర్ జాబితా ఆయా గ్రామ పంచాయతీలో సిద్ధం చేయలేని పరిస్థితి నెలకొన్నట్లు తెలిసింది. ప్రస్తుతానికి కూటమి ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు ముందుకు వెళ్లే పరిస్థితి ఇప్పట్లో కనబడడం లేదు. అందువల్లనే స్పెషల్ ఆఫీసర్ల నియామకం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను సిద్ధం చేశారు. ఇక గ్రామపంచాయతీల పాలన స్పెషల్ ఆఫీసర్ల చేతుల మీదుగా నడవనున్నది.

కోట మండలానికి ప్రత్యేక అధికారులు వీరే

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పంచాయతీల పాలన ముగియడంతో ఈ నెల 3వ తేదీ నుంచి కోట మండలంలో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వస్తుందని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు. ఆయన వివరాలు బుధవారం తన కార్యాలయంలో విలేఖరులకు తెలియజేశారు. కోట పంచాయతీకి ఎంపిడిఓ దిలీప్‌కుమార్, కేశవరం, మద్దాలి పంచాయతీలకు తహాశీల్దార్ కె.జయజయరావు, కర్లపూడి, తిమ్మానాయుడుపాలెం పంచాయతీలకు శివకుమార్ (ఏఓ, ఎంపిపి), ఊనుగుంటపాలెం పంచాయతీకి ఏఇ నీటిపారుదలశాఖ మునిరత్నం, గూడలి, చిట్టేడు, తిన్నెలపూడి, చెందోడు పంచాయతీలకు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్, నెల్లూరుపల్లి కొత్తపాలెం, పుచ్చలపల్లి, అల్లంపాడు పంచాయతీలకు ఎఫ్‌డిఓ రెడ్డి నాయక్, సిద్ధవరం, ఉత్తమనెల్లూరు పంచాయతీలకు నీటిపారుదల శాఖ ఏఇ మునిరత్నం, రుద్రవరం, జరుగుమల్లి పంచాయతీలకు ఎంఇఓ–1 శిరీష, కొక్కుపాడు, వంజివాక, కొత్తపట్నం పంచాయతీలకు డిప్యూటీ ఎంపిడిఓ షేక్ ఆలీబాషాల ఆధ్వర్యంలో పాలన పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ నేతల నిరాహార దీక్ష

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : పిఆర్సి కమిటీని నియమించాలని.. మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాస్థాయి నేతలు బుధవారం కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జేఏసీ జిల్లా చైర్మన్ వెంకట్, యుటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి బాబు రెడ్డి, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కె. గౌస్ బాషా తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారంలో పాలకులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోయారు. అన్న వారు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు కూడా చేయనీయకుండా అప్పటి ప్రభుత్వం ఉద్యమాలను అణిచివేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేత వైఖరి అవలంబిస్తుండడం విచారకరమన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకనూ రూ. 30 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్న యుటిఎఫ్ నేతలు తక్షణమే ఆ బకాయిలను విడుదల చేయాలన్నారు. ఇక సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానంలో మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 57వ నెంబర్ జీవోని అమలు చేయాలన్నారు. అదే విధంగా కరోనా సమయంలో ఆకస్మిక మృతి చెందిన 956 మంది ఉపాధ్యాయులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిహెచ్ఎస్ వైద్య సేవలు అందించి ఆసుపత్రులకు ప్యాకేజీ రేట్లు పెంచి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. టీచర్లు రోడ్లపైకి రావడం సిగ్గుచేటు యుటిఎఫ్ నేతల నిరాహారదీక్ష రణభేరికి ఏపీఎన్జీ జీవోస్ జిల్లా అధ్యక్షులు జిల్లా జేసీ చైర్మన్ బండారుపల్లి వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి విద్యను అందించే ఉపాధ్యాయులు ఇలా రోడ్లమీద ధర్నాలు చేయాల్సి రావడం ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యల సాధనకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. యుటిఎఫ్ ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి.. ఆర్థికపరమైన అంశాల సాధనకు యుటిఎఫ్ చేస్తున్న ఆందోళనకు తమ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్టు ఏపీ హంస, జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్లకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామన్న కూటమి నేతలు అధికారం చేపట్టి రెండేళ్లు అవుతున్నా ఆ దిశగా అడుగులు వేయకపోవడం విచారకరమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీ జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఖజానా ఉద్యోగ సంఘ నేత పి. కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ, ఏపీ హంస జిల్లా పబ్లిక్రిస్ సెక్రెటరీ మజార్, జిల్లా కోశాధికారి శేషగిరిరావు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ చెప్పారు. బుధవారం కోటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్ నగదు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంత భారీ మొత్తంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున పింఛన్లు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. కోటలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు.

90 శాతం ఇంటి పన్నులు వసూలు

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కోట మండలంలో ఇంటి పన్నులు 90 శాతం వసూలైనట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 16 సచివాలయాల పరిధిలో గత రెండు నెలల నుంచి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటి పన్నులను వసూలు చేయడం జరిగిందన్నారు. మండలం మొత్తంమీద 90 శాతం వసూలు పూర్తయిందని చెప్పారు. కోటలో మాత్రం 78 శాతం పన్ను వసూలైనట్లు తెలిపారు.

కళ్యాణం...కమనీయం కోదండరాముని కళ్యాణం

బుచ్చి ఏప్రిల్ 1 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన కొలువైవున్న శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకోదండరామస్వామి వారి కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అశేష భక్తజన వాహిని కల్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్యాణవేదికపైన కోదండరామునికి ఒక వైపు సీతమ్మ తల్లి, మరొకవైపు లక్షణ స్వామి వుండగా స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. మహిళలు పెద్ద ఎత్తునస్వామి వారి కల్యాణం తిలకించి పరవశించారు. ఆలయ వ్యవస్థాప ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు ,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులు తలంబ్రాలు కోసం పోటీపడ్డారు .కళ్యాణం సమయ ంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు శ్రీరామనామాన్ని జపించారు. ఈకార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి,బెజవాడ శ్రీనాద్‌రెడ్డి పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం స్వామి వారు ఉత్సవం నిర్వహించారు .భక్తులకు ప్రసాదాలు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. బుచ్చి సిఐ శ్రీనివాసరావు ,ఎస్ఐ సంతోష్‌రెడ్డి బందో బస్తు నిర్వహించారు. నేడు రథోత్సవంస్వామి వారి రథోత్సవం ఉదయం కన్నుల పండుగగా జరగనుంది. రాత్రికి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు .కార్యక్రమానికి భక్తులు విచ్చేసి స్వామి వార్లను అమ్మవార్ల దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని నిరా వ్వాహకులు పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్యేచే పీ-4 కార్యాలయం ప్రారంభం

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కోవూరు తాలూకా కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించి పీ-4 కార్యాలయాన్ని గురువారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభం చేయనున్నారని మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలకు చెత్త సేకరించేందుకు 34 రిక్షాలు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ ంలో కూటమి నేతలు , ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : లేగుంటపాడు సర్పంచ్‌గా సొసైటీ అధ్యక్షులుగా, డైరెక్టర్‌గా, ప్రస్తుతం పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్‌గా పనిచేస్తున్న జెట్టి రాజగోపాల్‌రెడ్డిని నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. స్థానిక లేగుంటపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం పదవీ విరమణ చేయనున్న పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెట్టి రాజగోపాల్‌రెడ్డికి ఏ పదవి ఇచ్చినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. ఇటువంటి వ్యక్తులు నా నియోజకవర్గంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్‌ను, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు.

గ్రామ ప్రథమ పౌరులకు ఎమ్మెల్యేచే ఘన సన్మానం

కోవూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకుని పదవీ విరమణ చేస్తున్న 43 మంది టీడీపీ సర్పంచ్‌లకు మాగుంట లేఅవుట్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులన్న పేరే గానీ కనీసం వీధి లైట్లు వేయించాలన్నా సర్పంచ్‌లు సొంత డబ్బు ఖర్చు చేయాల్సిన దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘ నిధులు సైతం సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా గత ప్రభుత్వం అడ్డగోలుగా దారి మళ్లించిందన్నారు. గ్రామాలపై మమకారంతో గత ఐదేళ్లు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు బిల్లులు రాక గత ఐదేళ్లలో తీవ్ర మానసిక క్షోభ అనుభవించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారంతో ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాస్వామ్యానికి ఊపిరి పోశారన్నారు. పల్లెపండుగా పేరిట ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మైపాడు బీచ్‌లో పర్యాటక అభివృద్ధి కోసం 5.17 కోట్లతో సీసీ రోడ్లు, 14.70 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, అనారోగ్య బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 8 కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. మాజీలు అవుతున్న సర్పంచ్‌లు కేవలం పదవి నుంచి మాత్రమే విరమణ పొందుతున్నారని, ప్రజా సేవ నుంచి కాదని నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే చేసిన సన్మానాలకు, విందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు. అంతకుముందు గ్రామ సర్పంచ్‌లకు శాలువా, దుస్తులతో ప్రత్యేకంగా అభినందించారు.

అక్టోబర్ నాటికి వింజమూరు పాతూరు చెరువుకు నీళ్లు

- సోమశిల నీటితో చెరువును నింపేందుకు రూ.34 కోట్లు మంజూరు
- చెరువు అభివృద్ధికి శ్రమించిన వింజమూరు ప్రజలకు సీఎం అభినందనలు
- ఉదయగిరిలో రెండు రక్షణ పరిశ్రమలు ఏర్పాటు
- పర్యాటకంగా ఉదయగిరి కోట అభివృద్ధికి కృషి
- సీఎం చంద్రబాబునాయుడు



వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త పాతూరు చెరువును బాగుచేసుకు నేందుకు వింజమూరు ప్రజలు చూపిన చొరవను నేను ఎప్పుడూ మరిచిపోనని, 30 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో తాను చేపట్టిన జన్మభూమి స్ఫూర్తిని వింజమూరు ప్రజలు మళ్లీ గుర్తు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా వింజమూరు ప్రజలను అభినందించారు. బుధవారం వింజమూరులో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన సీఎం మార్గమధ్యలో పాతూరు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 70 లక్షలు ఖర్చు పెట్టి రాత్రింబవళ్ల ప్రొక్లెయినర్స్, ట్రాక్టర్లు పెట్టి పాతూరు చెరువును అభివృద్ధి చేశారు. బ్రహ్మాండమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి చెరువును, చెరువు కట్టను అందంగా తయారు చేశారు. మీరు ఒక అడుగు వేస్తే.. నేను వంద అడుగులు వేస్తాను అని సీఎం చంద్రబాబు వింజమూరు ప్రజల స్ఫూర్తిని అభినందించారు. ప్రజల పనితీరును మెచ్చిన సీఎం, వెంటనే సోమశిల కాలువ నుంచి పాతూరు చెరువుకు నీటిని తీసుకొచ్చేందుకు రూ.34 కోట్లు మంజూరు చేశారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి ఈ ఏడాది అక్టోబర్ లోపు పాతూరు చెరువును సోమశిల నీటితో నింపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నీటి వలన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. తాగునీరు, సాగునీరు పుష్కలంగా లభిస్తాయన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్, ఉదయగిరిలో అన్‌డ్రోన్ సిస్టమ్స్ అనే రెండు రక్షణ రంగ పరిశ్రమలు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. వీటితో ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఒకప్పుడు ఉదయగిరి అంటే వలసలు వెళ్లే ప్రాంతమని, ఇప్పుడు పరిశ్రమలకు గమ్యస్థానంగా ఉదయగిరిని తీర్చిదిద్దుతామని, బయట ప్రాంతాల్లో ఉన్న ఉదయగిరి వాసులందరూ తిరిగి ఉదయగిరిలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. అలాగే ఉదయగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీని అమల్లోకి తెచ్చాం : సీఎం చంద్రబాబు

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను హామీగా కాకుండా బాధ్యతగా తీసుకున్న ప్రజా ప్రభుత్వం.. నేడు చేనేత సోదరుల జీవితాల్లో వెలుగులు నింపింది. మగ్గం ఆడితేనే ఇంట్లో దీపం వెలిగే నేతన్నల కష్టాన్ని అర్థం చేసుకుని ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టాం. 93 వేల చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, 11,488 మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఈ రోజు నుంచే అమల్లోకి వస్తోంది. విద్యుత్‌ను రాయితీగానే కాదు.. ఒక్కో నేతన్న కష్టానికి ఇస్తున్న గౌరవం.. వారి వృత్తికి కలిగిస్తున్న భరోసా, ఏడాదికి రూ.150 కోట్లు ఖర్చవుతున్నా, అంతకంటే ప్రభుత్వానికి ముఖ్యమైనది నేతన్నల చిరునవ్వు.. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ.8వేల నుంచి రూ.21 వేల దాకా ఆదా కలిగించడంతో పటు వారి జీవన స్థాయిని మెరుగుపరిచేందుకు వేసిన పెద్ద అడుగు. చేనేత వస్త్రాలను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లేలా బ్రాండ్ కల్పిస్తూ అమ్మకాలను ప్రోత్సహిస్తున్నాం. మగ్గం దగ్గర కూ ర్చుని జీవితాన్ని నెట్టుకొస్తున్న ప్రతి నేతన్నకు ప్రభుత్వం చెబుతున్న మాట. మీరు నేస్తున్నది కేవలం వస్త్రం కాదు.. మన సంస్కృతి, చేనేత కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా. వారి కష్టానికి తోడుగా నిలబడేందుకు ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. చేనేతలు సీఎం చంద్రబాబుకు నూలుతో మాల వేశారు.

చేనేతలకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

గూడూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త గూడూరు పుర పాలక పరిధిలోని చెన్నూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేనేత లబ్దిదారులకు పెన్షన్ అందించి ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను నుండి అందిస్తుందని తెలుపుతూ కరపత్రాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచితంగారెండు వందల యూ నిట్‌లు విద్యుత్‌ను ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా చేనేతల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. చేనేతలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమంత్ కుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, గుండాల లీలావతి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, కటికాల శ్రీనివాసులు, రాజీనాల తదితరులు పాల్గొన్నారు.

మంగళపూరులో సీసీ రోడ్డు పనులు, ప్రారంభం పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గూడూరు రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే పెన్షన్లను పెంచి పంపిణీ చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు మండల పరిధిలోని మంగళూరు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తదుపరి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గెలిచిన నెలలోనే పెన్షన్లను పెంచి ప్రతి నెల లబ్ధిదారులకు అందిస్తున్నామని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి తాసిల్దార్, అగ్రికల్చరల్ అధికారులు రాకపోవడం పై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరాజు, తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, గుండాల లీలావతి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వింజమూరులో ముఖ్యమంత్రి సందడి - ప్రజా వేదికలో స్టాల్స్‌ను సందర్శించిన చంద్రబాబు

వింజమూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ప్రజా సేవలో ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం వింజమూరులో పర్యటించారు. హెలి ప్యాడ్ నుండి నేరుగా బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్న ఆయన, అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శనశాలలను(స్టాల్స్) ఆసక్తిగా సందర్శించారు. ముఖ్యంగా రక్షణ రంగంలో పరికరాల తయారీ పరిశ్రమలకు సంబంధించిన స్టాల్స్‌ను పరిశీలించి, ఆయా పరిశ్రమల విశేషాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు ఉద్యానవన, రెవెన్యూ శాఖలు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌ను కూడా ఆయన తనిఖీ చేశారు. అనంతరం క్షేత్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న 'ఛాంపియన్ ఫార్మర్లతో' మమేకమై వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎన్ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీదా మస్తాన్‌రావు పాల్గొన్నారు.

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు

నెల్లూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త-వైద్యం అమరావతి చట్ట బద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వల్లే ఇదంతా సాధ్యమైందని, అమరా వతి రైతుల తరుపున సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు. అమరావతి కోసం పోరాడి, విజ యం సాధించిన రైతులకు నా అభినందనలు, అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు. ఇది రైతుల త్యాగాలకు, శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవరు ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరు. కేంద్ర ప్రభుత్వానికి, బిల్లుకు మద్దతుగా నిలిచిన పార్టీలకు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.

నెల్లూరు సిటీలో అభివృద్ధి జాతర

నెల్లూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త-వైద్యం జగన్ ప్రభుత్వం ఐదేళ్ల అస్తవ్యస్త పాలనతో రాష్ట్రాన్ని అ ధోగతి పాలు చేసి వెళ్లిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారా యణ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ చిన్నాబిన్నం చేసిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి శ్రమిస్తున్నార న్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగుతోంది. అందులో భాగంగా బుధవారం 15వ డివిజన్ బాలాజీ నగర్ ఉగాది సెంటర్లో 30 లక్షలతో డ్రైన్ల నిర్మాణానికి, అలాగే 46వ డివిజన్ రాధామాధవ్ సందులో 28 లక్షలతో సీసీ రోడ్డు డ్రైన్ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం ట్రంక్ రోడ్డులో పర్యటించి దుకాణ దారులతో ముచ్చటించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా కూటమి పాలన సాగుతోందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి కేంద్ర నిదులను దారి మళ్లించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు తన పరిపాలన అనుభవంతో దేశంలోనే 25 శాతం పెట్టుబడులను రాష్ట్రానికి రాబట్టారన్నారు. పరిశ్రమల స్థాపనతో ఉపాధి పెంచి రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. కమీషనర్ నందన్, మేయర్ సుజాత, అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, కర్తం ప్రతాప్‌రెడ్డి, క్లస్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, బాలా జీ, కో క్లస్టర్లు అంచూరు శ్రీనివాసులు, పుట్టా అజయ్, డివిజన్ ప్రెసిడెంట్లు పెంచల్ చౌదరి, మహేంద్ర, పాకాల పెంచలయ్య, టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి పాల్గొన్నారు.

రికార్డుస్థాయిలో నెల్లూరు కార్పోరేషన్ పన్నుల వసూళ్ళు కమిషనర్ వెల్లడి

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ కమిషనర్ వై.నందన్ నెల్లూరు కార్పోరేషన్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 2025-26 సంవత్సరానికి ఆస్థి పన్నులు రూ.101కోట్లు, కొళాయి పన్నులు రూ.15కోట్లు, ఖాళీ స్థలం పన్నులు రూ.12కోట్లు వసూళ్ళు రికార్డు స్థాయిలో జరిగాయని బుదవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లక్ష్యాలను అందుకోవడంతో కార్పోరేషన్ అభివృద్దికి మైలురాయిగా నిలిచింది. ఈ సందర్భంగా పన్నులు కట్టి నగరవ అభివృద్దికి సహకరించిన వారందరికి కమిషనర్ అభినందనలు తెలిపారు. ఇంకా పన్నులు చెల్లించాల్సిన బకాయిలను భవన యజమానులు పూర్తిగా చెలిలంచి నగర అభివృద్దికి తోడ్పడాలని సూచించారు. ఈ లక్ష్యాలను అధిగమించినందుకు సంబంధిత అధికారులను సిబ్బందిని కమిషనర్ నందన్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ చెన్నుడు, మేనేజర్ రాజేశ్వరి, రెవెన్యూ ఆపీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెముల్లు విజయసారధిరెడ్డి సారథ్యంలో పరుగులు తీసిన గూడలి అభివృద్ధి

కోట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త వైసీపీ నేత నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, కొడవలూరు ధనంజయరెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డిల సహకారంతో కోట మండలం గూడలి గ్రామ పంచాయతీని పల్లెముల్లు విజయసారధిరెడ్డి ఐదేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టించారు. 2001లో పల్లెముల్లు విజయ సారధిరెడ్డిరాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. పదవుల కన్నా ప్రజాసేవే మిన్న అనే ధోరణిలో విజయ సారధిరెడ్డి పంచాయతీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించారు. గత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన ఆదెమ్మ విజయం సాధించారు. ఉప సర్పంచ్‌గా విజయసారధిరెడ్డి గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అలుపెరగకుండా రాత్రనక పగలనక పంచాయతీ ప్రజలకు సేవలు అందించారు. ప్రధానంగా తాగునీరు,సిమెంటురోడ్లు, డ్రైనేజి పనులు చేయించి ప్రజల అభిమానం పొందారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఆయన కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా సేవలు అందించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రకాశం కాలనీ, విజయ కాలనీ, చంద్రశేఖరపురం, అరుంధతీయవాడ, పాత అరుంధ తీయవాడ, కొండమిట్ట గిరిజన కాలనీ, దక్షిణపొలం, తూర్పుకండ్రిగ గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేశారు. కొత్త అరుంధతీయ వాడ వద్ద వాటర్ ట్యాంకు నిర్మించి, పైపులైన్ వేసి ఇంటింటికి తాగునీటిని అందించారు. ప్రకాశం కాలనీ, దక్షిణ పొలం పైపు లైన్ల ద్వారా తాగునీటిని సరఫరి చేయించారు. ప్రకాశం కాలనీ, చంద్రశేఖరపురం,విజయ కాలనీల్లో డ్రైనేజి సౌకర్యం లేక ఆయా ప్రాంతాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతుంటే ఆ ప్రాంతాల్లో డ్రైనేజి నిర్మాణాన్ని పూర్తి చేసి అక్కడ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారు. పంచాయతీ పరిధిలో శిథిలావస్థలో ఉన్న పాత విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్తవి వేయించారు. నాడు-నేడు కింద హైస్కూల్లో నూతన భవనాలను నిర్మించారు. గూడలి-1 సచివాలయాన్ని పూర్తి చేశారు. గూడలి-2 సచివాలయం నిర్మాణం చివరి దశలో ఉండగా, ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. చంద్రశేఖరపురంలో రైతు భరోసా, హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి చేశారు. పంచాయతీ అభివృద్ధికి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, కొడవలూరు ధనంజయరెడ్డి, వేమారెడ్డి షనీల్‌రెడ్డిల సహకారం, ప్రోత్సాహంతోనే ఈ పనులను తాను పూర్తి చేశారని పల్లెముల్లు విజయసారధిరెడ్డి చెప్పారు. జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తే పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని విజయసారధిరెడ్డి చెప్పారు. తనకు ఐదేళ్ల పాటు సహకరించిన గ్రామస్థులకు, అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

మత్స్యకారులకు అవగాహన

కోట,ఏప్రిల్ 1 ప్రభాతవార్త కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో బుధవారం మత్స్యకారులకు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, కె.జయజయరావు,ఎంపిడివో దిలీప్ కుమార్,ఎఫ్‌డిఒ రెడ్డి నాయక్‌లు మత్స్యకారులకు వారి జీవనోపాధిపై భరోసా కల్పించారు మత్స్యకారులకు భద్రత సముద్రంలో ఇతర రాష్ట్రాలకు చెందిన పడవల అక్రమ ప్రవేశాన్ని ఆరికట్టడం,చర్యలను వివరించారు. సముద్ర భద్రతలో భాగంగా నిరంతరం పర్యవేక్షణ సాగుతోందని,అనుమానాస్పద కదలికలపై సమాచారం ఇవ్వాలనకునే వారు 112 నంబరుకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. అదే విధంగా సముద్రంలో గస్తీ బలపరిచేందుకు కొత్తబోట్లు ఏర్పాటు చేయడం జరుగుతందన్నారు. మత్స్యకారులు సంక్షేమ కొరకు ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమ సమస్యలను అధికారుల దృష్టి తీసుకొచ్చారు

జెండాదిబ్బ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



సంగం ఏప్రిల్ 1 ప్రభాతవార్త జెండాదిబ్బ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి స్పష్టం చేశారు. జెండాదిబ్బలో ఎన్‌టిఆర్ భరోసా పించన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గోన్న సందర్భంగా జరిగిన సభలోఆయన మాట్లాడుతు 2024 ఎన్నికల్లో తనకు భారీ మెజార్టీ ఇచ్చిన జెండా దిబ్బ ప్రజల రుణం తీర్చుకోవడం తన బాధ్యత అని అన్నారు. కోటి 51లక్షల రూపాయాలతో పూర్తి అయిన జెండాదిబ్బ సిమెంట్‌రోడ్లలను ఆయన ప్రారంభించారు.జెండాదిబ్బలో మరో 30 లక్షలు ఇస్తే నూరు శారంసిమెంట్ రోడ్లు పూర్తి అవుతాయని అధికారులు తెలిపారని అందువల్ల జెండాదిబ్బ గ్రామానికి 30 లక్షల రూపాయాలు సిమెంట్‌రోడ్లుకు ఇస్తున్నట్లు తెలిపారు. ముంబాయి హైవే రోడ్డు నుండి జెండాదిబ్బ పోలిమేర వరకు సిమెంట్‌రోడ్డు,తారు రోడ్డుకి 90 లక్షలు మంజూరు కావడం జరిగిందని త్వరలో టెండర్ పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలం పక్కా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వం హైయాంలో జగన్‌మోహన్‌రెడ్డి పది లక్షల అప్పులు మిగిల్చిపోయాడని ఆయన విమర్శిం చారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పుకు గాను ప్రతి సంవత్సరం లక్షా యాభై వేల కోట్ల రూపాయాలు వడ్డీ కడుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని లేకుండా చేసిన ఘనడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడేడని విమర్శించారు. విశాఖ పట్టణం తీరాన 700 కోట్లతో విలాస వంతమైన ప్యాలీస్ నిర్మించుకున్న ఘనడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. నేడు లోక్ సభ సాక్షిగా ఆంధ్రుల రాజధాని అమరావతి చట్ట బద్ధత బిల్లుకు ఆమోదం తెలపడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి ఆనం హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పాలనలో ఇప్పటికి జెండా దిబ్బ గ్రామ ప్రజలకు 9 కోట్లా 63 లక్షల44 వేల 6 వందల రూపాయాలు సూపర్ సిక్స్‌సంక్షేమ పథకాల ద్వారా అందించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.మంత్రికి క్రేన్‌తో గజమాలలతో ఘన స్వాగతం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కంచర్ల నారాయణనాయుడు,కంచర్ల నరేష్‌నాయుడు,కంచర్ల సురేష్, నాయకులు కార్యకర్తలు క్రేన్‌తో ఘన స్వాగతం పలికారు.పెద్దఎత్తున బాణా సంచాను కాల్చారు. వేదిక పైన నాయకులు కాటం రెడ్డి రవీంద్రరెడ్డి, విజయబాస్కర్‌రెడ్డి,సోమశిల ప్రాజక్టు చైర్మన్ కేశవ చౌదరి, స్టేట్ డైరక్టర్‌అబ్బురు రమేష్‌నాయుడు,తహసిల్దారు సోమ్లా నాయక్, ఎంపిడిఒ పాలెటి పంచాయతీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి ,పం చాయితీ రాజ్ ఏఇ మల్లికార్జునరావు, ట్రాన్స్‌కో ఏఇ మన్మదరావు, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, గువ్వాడి వేణుబాలు,పర్వతాల వెంకట రత్నం, పఠాన్ ఫయాజ్, షేక్ సర్దార్, ఎస్‌కె ఆసీఫ్, సూరాయపాలెంపవన్,గువ్వాడి చంద్రశేఖర్, పతక మూరి నరసిం హరావు, షేక్ ముజీబ్ మండల నాయకులు పగడాల రఘురామయ్య, మర్రిపాడు నాయకులు జనార్ద న్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డికి ఘన సన్మానం

సంగం ఏప్రిల్ 1 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డికి పంచాయితీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. 5 సంవత్సరాలు ప్రజలకు మంచి పరిపాలన అందించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి అని వారు కొనియాడారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటు, పంచాయితీ సమస్యలు పరిష్కరించేవారని వారు పేర్కొన్నారు. 5 సంవత్సరాలు సర్పంచ్‌గా అద్భుతంగా పరిపాలించినందుకు ప్రసాద్‌రెడ్డిని వారు అభినందించారు.శాలువాకప్పి,ఆయన చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ ఉదయ్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శివశంక ర్‌రెడి,ఆదిశేషయ్య, డిజిటల్ అసిస్టెంట్ మహి,బాబులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు జబీనా, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుజాత,లావణ్య, పంచాయితీ సెక్రటరీ లక్ష్మీలావణ్య, ఎఎన్ఎం రాజమ్మ, వాణి, రమ, సర్వేయర్ అసిస్టెంట్ ఆరీఫ్,నరేష్, ఉపాధ్యాయురాలు రోజా రమణి, ప్రసాద్, అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ,ఆయా లక్ష్మీ,ఆషా వాలింటర్ వాణి, పీల్డ్ అసిస్టెంట్ నరేష్, వార్డు మెంబర్లు వెంకట రమణయ్య,వినోద్, చంద్ర, లక్ష్మీ ప్రసన్న,రమణమ్మ,మాదవి,వాలింటరీలు శరవాణా బాబు, పవిత్ర, తదితరులు పాల్గోన్నారు.

నెల్లూరు సిటీలో పెన్షన్ల పండుగ

నెల్లూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త ఆర్థిక ఇబ్బందుల్లో సైతం అవ్వా, తాతలకు ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం తమదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఇంటి ముంగిటికే పెన్షన్ డబ్బులు చేరుతుండడంతో లబ్దిదారుల ఆనందానికి అవధులు లేవన్నారు. వారి ఆశీస్సులే తమ ప్రభుత్వానికి శ్రీరామ రక్ష అని తెలిపారు. నెల్లూరు సిటీలోని 5వ డివిజన్ అహ్మద్ నగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జన జాతరను తలపించింది. రాష్ట్ర మంత్రి నారాయణ స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి, అవ్వాతాతలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేయడంతో అహ్మద్ నగర్ వీధులన్నీ పండుగ వాతావరణంతో నిండిపోయాయి. మంత్రికి స్థానిక మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. పూరిగుడిసెల్లో నివసించే నిరుపేదల యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం వేల కోట్ల అప్పులు పెట్టి వెళ్లినా, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన మాట ప్రకారం రూ.4వేలు పెన్షన్ అందిస్తున్న ధీశాలి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజు 99 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేసి ఏపీ రికార్డు సృష్టించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే రెండు కళ్లుగా ముందుకు సాగుతామన్నారు. 50 కోట్లతో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం, 50 వేల మొక్కలతో నెల్లూరును గ్రీన్ సిటీగా మార్చడమే తన లక్ష్యమని చెప్పారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి నారాయణ దాతృత్వం, క్రమశిక్షణ నెల్లూరు అభివృద్ధికి వెన్నముకని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, డివిజన్ క్లస్టర్ శశికుమార్, ప్రెసిడెంట్ గంగాధర్, యూనిట్ ఇన్‌చిర్జులు హబీబ్, శాద, టీడీపీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.